క్లుప్తంగా

గౌడల అభ్యున్నతికి కృషి



పెద్దవంగర: గౌడ కులస్తుల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాలుగా కృషి చేస్తుందని మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. ఆదివారం మండల కేంద్రానికి చెందిన గౌడ కులస్తులు మంత్రిని పర్వతగిరిలోని తన నివాసంలో కలిశాడు. ఈ సందర్భంగా పెద్ద వంగర మండల కేంద్రంలో కంఠమహేశ్వర దేవాలయంతో పాటు కమిటీ హాల్ నిర్మాణానికి సాయం అందించాలని కోరారు. కార్యక్రమంలో సోమాద్రి, లక్ష్మీనారాయణ, కిషోర్, మొగిలి, సతీష్, యాకయ్య, వెంకటనారాయణ, కమలాకర్, నాగయ్య, కృష్ణ, రాజు, మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

మరుగుదొడ్డి నిర్మించుకోవాలి



గూడూరు: ప్రతీ ఒక్కరు పరిశుభ్రత పాటిస్తూ మరుగుదొడ్డి తప్పనిసరిగా నిర్మించుకోవాలని సర్పంచ్ నూనావత్ రమేష్‌నాయక్ అన్నారు. మండల కేంద్రంలో ఆదివారం ప్రపంచ మరుగుదొడ్డి దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక ఐకేపీ కార్యాలయం వద్ద ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రతీ ఇంటిలో తడి, పొడి చెత్తను వేర్వేరుగా వేయాలని, బుట్టలను ఉపయోగించాలన్నారు. కార్యక్రమంలో ఏపీఎం రవీందర్, కందిక రమేష్, వినోద పాల్గొన్నారు.

శ్రీవారి కల్యాణోత్సవం



మహబూబాబాద్ రూరల్: శ్రీ సీతారామచంద్ర స్వామి, పద్మావతి సమేత శ్రీ వేంకటేశ్వరస్వామి వారి పంచమ బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం రాత్రి శ్రీవారి కల్యాణోత్సవం వైభవంగా జరిగింది. ప్రధాన అర్చకులు ఎంవీ.కృష్ణప్రసాద్, బ్రహ్మశ్రీ గుడి రాధాకృష్ణమూర్తి, సహ అర్చకులు హెచ్.శ్రీవాత్సవ, యాజ్ఞికులు అగ్నిహోత్రం మిధున్ ఆధ్వర్యంలో కల్యాణోత్సవం నిర్వహించారు.

21నుంచి కొండలమ్మ జాతర



గార్ల: గార్ల మండలం పినిరెడ్డిగూడెం గ్రామ సమీపంలోని కొండలమ్మ దేవాలయంలో ఈనెల 21 నుంచి మూడు రోజులపాటు అశేష భక్తులకు ఇలవేల్పు అయిన కొండలమ్మ దేవత జాతర నిర్వహించనున్నట్లు ఆలయ జాతర కమిటీ నిర్వహకులు శ్రీనివాసరావు ఆదివారం తెలిపారు. 21న ఎడ్లబండ్లపై ప్రభల ఊరేగింపు, 22న పూర్ణ కుంభంతో దేవతారాధన, 23న నైవేద్యాల సమర్పణ కార్యక్రమాలు ఉంటాయన్నారు.

ఉన్నత విద్యకు చేయూత



పెద్దవంగర: ప్రతిభ ఉన్నా.. డబ్బులు లేక ఓ విద్యార్థి ఉన్నత చదువు చదువుకోవడానికి ఇబ్బందులు ఎదుర్కొంటున్నాడు. మండల కేంద్రానికి చెందిన ప్రవీణ్ యాదవ్. ఎంబీబీఎస్ సీటు సాధించాడు. ఆర్థిక స్థోమత లేక పోవడంతో చదువుకునేందుకు ఇబ్బందులు పడుతున్న విషయం తెలుసుకున్న యాదవ ఎంప్లాయిస్ సొసైటీ సభ్యులు ఖర్చులకు గాను రూ. 20వేలు అందజేసి శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షుడు వీర సోములు, ప్రధాన కార్యదర్శి సతీష్, వెంకటేశ్వర్లు, బుచ్చిరామయ్య, హరీశ్, నాయకులు లింగమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

ఉరకలేస్తున్న పాకాల ఏరు



గార్ల: 2రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు గార్ల సమీపంలోని పాకాల ఏరు చెక్‌డ్యాం పైనుంచి పొంగి ప్రవహిస్తుండటంతో గార్ల నుంచి రాంపురం మద్దివంచ గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. దీంతో ఈ పంచాయతీల గ్రామాల ప్రజలు కూతవేటు దూరంలో ఉన్న మండల కేంద్రమైన గార్లకు రాలేకపోతున్నారు.

కమిటీలోకి తీసుకోవాలి

నెహ్రూసెంటర్: హైకోర్టు ఆదేశాల మేరకు తనను జిల్లా అక్రిడిటేషన్ కమిటీలోకి తీసుకుని కార్డును మంజూరు చేయాలని జర్నలిస్టు మట్టూరి నాగేశ్వర్‌రావు అన్నారు. జిల్లా కేంద్రంలోని అంబేడ్కర్ సెంటర్‌లో ఆదివారం నిరసన తెలిపాడు.

కన్నీళ్లు మిగిల్చిన వడగళ్లు

జిల్లా వ్యాప్తంగా శనివారం అర్ధరాత్రి, ఆదివారం వడగళ్ల వాన, గాలివాన బీభత్సానికి మొక్కజొన్న, వరి, మామిడి తోటలు, పెసర పంటలు, పుచ్చతోటలు నేలమట్టమై తీవ్ర నష్టం వాటిల్లింది. ఆదివారం వ్యవసాయ అధికారులు దెబ్బతిన్న పంటలను పరిశీలించి నష్టాన్ని అంచనా వేశారు. గూడూరు మండలంలో దెబ్బతిన్న మొక్కజొన్న పంటలను ఎమ్మెల్యే శంకర్‌నాయక్ పరిశీలించాడు. నష్టపరిహారం ఇప్పించే ఏర్పాటు చేస్తానన్నారు. తొర్రూరులో బీజేపీ జిల్లా అధ్యక్షుడు ఒద్దిరాజు రాంచందర్‌రావు మామిడి తోటలను పరిశీలించాడు. నర్సింహులపేట మండలంలోని కొమ్ములవంచ శివారులోని మామిడి తోటలను జిల్లా ఉద్యానవన శాఖ అధికారి సూర్యనారాయణ పరిశీలించాడు. ప్రభుత్వం ఆదుకోవాలని పలువురు రైతులు కోరుతున్నారు. మరిపెడ మండలంలో శనివారం తెల్లవారుజామున కురిసిన భారీ వర్షానికి అజ్మీరతండా గ్రామ పంచాయతీ పరిధిలోని ధక్నాతండాలో బానోత్ గుండుబాబు అనే వ్యక్తి రేకుల ఇంటి మట్టి గోడ కూలింది.

- సాక్షి నెట్‌వర్క్



కేసముద్రం: నేలమట్టమైన మొక్కజొన్న పంటను చూపిస్తున్న మహిళా రైతు



మరిపెడ నల్లచెరువు శివారులో నీట మునిగిన వరిపంట



నర్సింహులపేట: మిరప పంటలో నిలిచిన వర్షం నీరు



చిన్నగూడూరు: తడిసిన మిర్చిని ఆరబెడుతున్న రైతు



తొర్రూరు రూరల్: మామిడి తోట పరిశీలిస్తున్న బీజేపీ జిల్లా అధ్యక్షుడు రాంచందర్‌రావు



గూడూరు: మొక్కజొన్న పంటను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే శంకర్‌నాయక్



నర్సింహులపేట: కొమ్ములవంచలో రాలిన మామిడి కాయలను పరిశీలిస్తున్న అధికారి



దంతాలపల్లి: మొక్కజొన్న పంటను పరిశీలిస్తున్న వ్యవసాయ అధికారి దీక్షిత్



తొర్రూరు రూరల్: సోమారపు కుంట తండాలో నేలవాలిన మొక్కజొన్న పంట



మరిపెడ రూరల్: ధక్నాతండాలో వర్షానికి కూలిన ఇంటి గోడ



కేసముద్రం: మార్కెట్‌లో షెడ్డు కురుస్తుండటంతో బకెట్లను ఏర్పాటు చేసుకుంటున్న రైతు



గార్ల: ముల్కనూరులో తడిసిన పొగాకు బేళ్లు



నెల్లికుదురు: బ్రాహ్మణకొత్తపల్లిలో నేలరాలిన మామిడి కాయలు



తొర్రూరు: మాటేడులో దెబ్బతిన్న వరి



నెల్లికుదురు: చిన్ననాగారంలో..



మరిపెడ శివారులో బ్రిడ్జిపై కూలిన చెట్టు



మహబూబాబాద్ రూరల్: తడిసిన మిర్చిని పరిశీలిస్తున్న నాయకుడు లింగ్యానాయక్

మంత్రి రాజీనామా చేయాలి



గార్ల: ధర్నా చేస్తున్న నాయకులు

గార్ల: టీఎస్‌పీఎస్సీ పేపర్ల లీకేజీ వ్యవహారంపై నిర్లక్ష్యంగా మాట్లాడిన రాష్ట్ర మంత్రి కేటీఆర్ తన మంత్రి పదవికి రాజీనామా చేయాలని ఇల్లందు నియోజకవర్గ కాంగ్రెస్ నాయకురాలు జి.నాగమణి ఆధ్వర్యంలో ఆదివారం గార్లలో రాస్తారోకో నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం కల్తీ లిక్కర్, పేపర్ల లీకేజీల రాష్ట్రంగా మారిందన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు రామారావు, నవీన్, కోటేశ్వరరావు, వశ్యానాయక్, శేఖర్, చిన్ననాగయ్య, బిచ్చ, తదితరులు పాల్గొన్నారు.

నెల్లికుదురు: ప్రభుత్వ అసమర్ధతతో జరిగిన పేపర్ లీకేజీ వల్ల విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడటాన్ని నిరసిస్తూ మండలం కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం సీఎం కేసీఆర్ ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు.

దాడి చేసిన వారిపై కేసు నమోదు

మహబూబాబాద్ రూరల్: జిల్లా కేంద్రంలోని శ్రీ భక్త మార్కండేయ శివాలయం సమీపంలో నివాసం ఉండే కాలేరు యాదగిరి ఇంటిపై, ఆయన కుటుంబ సభ్యులపై దాడిచేసిన కారణంగా వరికొప్పుల కవిత, ఆమె కుమార్తె అంజలిపై కేసు నమోదు చేశామని టౌన్ ఎస్సై బైరు గోపి ఆదివారం తెలిపారు. కొద్దిరోజుల క్రితం కవిత కుమారుడు రాఘవ ప్రమాదవశాత్తు శ్రీ భక్తమార్కండేయ శివాలయం సమీపంలోగల ఒకరి ఇంటిపై నుంచి కిందపడి విద్యుదాఘాతానికి గురై మృతిచెందాడు. కాలేరు యాదగిరి అక్కడే ఇల్లు నిర్మిస్తుండగా అదే ప్రాంతంలో భవనంపై నుంచి పడి రాఘవ మృతి చెందాడని ఇందుకు వారే కారణమంటూ అతడి తల్లి కవిత ఆ కుటుంబ సభ్యులతో వాగ్వివాదానికి దిగింది. ఒకానొక సందర్భంలో ఆమె, కుమార్తె యాదగిరి కుటుంబ సభ్యులపై దాడికి పాల్పడగా తమకు ప్రాణభయం ఉందని వారు టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

గూడూరు: ఇటీవల సికింద్రాబాద్ స్వప్నలోక్ కాంప్లెక్స్ అగ్నిప్రమాదంలో మృతిచెందిన మండలంలోని ఎర్రకుంటతండా శివారు సురేష్‌నగర్‌కు చెందిన జాటోతు ప్రమీల (ఈ కామర్స్ ఉద్యోగి) మృతిచెందిన విషయం తెలిసిందే. ఆదివారం ఆమె కుటుంబాన్ని ఎంపీ, బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షురాలు మాలోతు కవిత పరామర్శించారు. కార్యక్రమంలో సర్పంచ్ రాజశేఖర్, నాయకులు పర్కాల శ్రీనివాస్‌రెడ్డి, కేఎస్ఎన్ రెడ్డి, ముత్యం వెంకన్నగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

కేసముద్రం: సికింద్రాబాద్‌లోని స్వప్నలోక్ కాంప్లెక్స్‌లో జరిగిన అగ్నిప్రమాదంలో మండలంలోని ఇంటికన్నె గ్రామానికి చెందిన అమరాజు ప్రశాంత్ అనే యువకుడి కుటుంబాన్ని ఎంపీ మాలోతు కవిత పరామర్శించి, ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ సరిత, రమేష్, ప్రవీణ్‌కుమార్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

తొర్రూరు: మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ డాక్టర్ పొనుగోటి సోమేశ్వర్‌రావు తల్లి సుదేష్ణదేవి ఇటీవల మృతి చెందగా బాధిత కుటుంబ సభ్యులను ఆదివారం డివిజన్ కేంద్రంలో పలువురు ప్రముఖులు పరామర్శించారు. ప్రముఖ వైద్యులు డాక్టర్ రాజేందర్‌రెడ్డి, డాక్టర్ యాదగిరిరెడ్డి, ల్యాబ్ వెంకట్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ జిలుకర యాలాద్రి, ఎర్రబెల్లి గూడెం మాజీ సర్పంచ్ ఎల్లాగౌడ్, తదితరులు పరామర్శించారు.



గూడూరు: పరామర్శిస్తున్న ఎంపీ కవిత

‘పరిహారం ఎందుకు ఇవ్వలేదు’

ఖానాపురం : గతంలో అకాల వర్షాలతో నష్టపోయిన పంటలకు వచ్చిన పరిహారం ఎందుకు ఇప్పించడం లేదని మాజీ ఎమ్మెల్యే మాధవరెడ్డి ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి మంచిబుద్ధి లేకపోవడంతోనే అకాల వడగళ్ల వర్షాలు కురుస్తున్నాయని మాధవరెడ్డి అన్నారు. ఈ మేరకు మండల కేంద్రంలో ఆదివారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతిపక్ష, అధికారపక్ష పాత్ర నేనే వ్యవహరిస్తున్నాని చెప్పుకునే ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి పరిహారం డబ్బులు కలెక్టర్ ఖాతాలో ఎందుకు మూలుగుతున్నట్లో చెప్పాలని, నీది ఏ పక్షమో అర్థం కాకుండా పోయిందన్నారు. సమావేశంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జగన్మోహన్‌రెడ్డి, నియోజకవర్గ కన్వీనర్ రవీందర్‌రావు, మండల పార్టీ అధ్యక్షుడు శాఖమూరి హరిబాబు పాల్గొన్నారు.

చికిత్స పొందుతున్న ట్రాక్టర్ డ్రైవర్ మృతి

బయ్యారం: ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ట్రాక్టర్ డ్రైవర్ మృతి చెందిన సంఘటన శనివారం రాత్రి బయ్యారంలో చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. బయ్యారానికి చెందిన నీలం నాగేందర్(42) ట్రాక్టర్ పడుపుకుంటూ జాఫ్రభాద్ నుంచి బయ్యారం వైపు వస్తున్నాడు. ఈక్రమంలో బయ్యారం గ్రామపంచాయతీకి చెందిన మంచినీళ్ల బావి సమీపంలో ట్రాక్టర్ అదుపుతప్పడంతో నాగేందర్ ట్రాక్టర్‌పై నుంచి కిందపడ్డాడు. చికిత్స నిమిత్తం జిల్లా ఆస్పత్రికి తీసుకెల్లగా అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఈమేరకు మృతుని సోదరుడు మహేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రమాదేవి తెలిపారు.

ఎరుకల సంఘం ఆవిర్భావ దినోత్సవం

కురవి: మండల కేంద్రంలో తెలంగాణ ప్రదేశ్ ఎరుకల సంఘం 67వ ఆవిర్భావ దినోత్సవం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఏకలవ్యుడి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు పేరం వీరస్వామి, నాయకులు రవీందర్, మహేశ్, శ్రీను, ఉప్పలయ్య, వీరన్న, ఉప్పలయ్య, మహేష్ పాల్గొన్నారు.

వడగళ్ల వర్షంతో గేదె మృతి



దంతాలపల్లి: మండలంకేంద్రంలో వడగళ్ల వర్షంతోపాడి గేదె మృతిచెందిన సంఘటన శనివారం రాత్రి చోటుచేసుకుంది. బాధిత రైతు వెంకన్న తెలిపిన వివరాల ప్రకారం. మండలకేంద్రం శివారులోని తమ ఇంటి ముందు చెట్టుకు గేదెను కట్టేసినట్లు తెలిపాడు. వర్షం రావడంతో ఇంటి నుంచి వెలుపలికి రాలేక పోయామన్నారు. ఆదివారం తెల్లవారు చూసేసరికి గేదె మృతి చెంది ఉన్నట్లు బాధితుడు తెలిపాడు. ప్రభుత్వం తమను ఆదుకోవాలని కోరుతున్నాడు.

భూములు లాక్కోవడం సరికాదు

కేసముద్రం: ఇనుగుర్తి మండల కేంద్రం శివారులో గల భూమిలో గత 70ఏళ్లకు పైగా రైతులు సాగుచేసుకుంటున్న భూమిని, డబుల్‌బెడ్రూం ఇళ్ల నిర్మాణం కోసం ప్రభుత్వం లాక్కోవాలని చూడటం సరికాదని కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు గుజ్జునూరి బాబురావు, గంజి రాజేందర్‌రెడ్డి, వెంకన్న, యాకయ్యలు డిమాండ్ చేశారు. ఆదివారం ఇనుగుర్తి మండల కేంద్రంలో బాధితులతో కలిసి వారు మాట్లాడారు. లాలుతండా జీపీ శివారు మాన్‌కుంట తండాకు చెందిన గిరిజనులకు డబుల్ బెడ్రూం ఇళ్లను నిర్మించాలంటే, అదే తండాలోని స్థలంలో నిర్మించాలని, అలా కాకుండా ఇనుగుర్తి పరిధిలో ఉప్పలయ్య, రాజయ్య, అతని సోదరులు గత కొన్నేళ్లుగా సాగు చేసుకుంటున్న ఎకరంన్నర భూమిని చదును చేసి ఇళ్లను నిర్మించాలని అధికారులు, అధికార పార్టీ ప్రజాప్రతినిధులు చూస్తున్నారని వారు ఆరోపించారు. ఇప్పటికైనా రైతులు సాగుచేసుకుంటున్న భూమిని వారికి అప్పగించాలని డిమాండ్ చేశారు.

రాష్ట్రాన్ని అప్పులపాలు చేస్తున్న ప్రభుత్వం



నెల్లికుదురు: ప్రజావ్యతిరేక విధానాలను అవలంభిస్తున్న కేసీఆర్ ప్రభుత్వాన్ని వ్యతిరేకించాలని ప్రొఫెసర్ కూరపాటి వెంకటనారాయణ అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ.. గారడి మాటలతో ప్రజలను మోసం చేస్తు కుటుంబ పాలనతో తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల పాలు చేస్తున్న కేసీఆర్ ప్రభుత్వాన్ని గద్దె దింపి రాష్ట్రాన్ని కాపాడుకోవాలన్నారు. కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

జయప్రదం చేయాలి

నెహ్రూసెంటర్: విభజన హామీలు అమలు చేయాలని, బయ్యారంలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 25 నుంచి సీపీఐ ఆధ్వర్యంలో జరుగనున్న ప్రజాపోరు పాదయాత్రను జయప్రదం చేయాలని సీపీఐ మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ బి.అజయ్‌సారథిరెడ్డి అన్నారు. సమావేశంలో పెరుగు కుమార్, చింతకుంట్ల వెంకన్న, మామిండ్ల సాంబలక్ష్మీ, కూరాకుల పాల్, మహమూద్ పాల్గొన్నారు.

భూమి పూజ



మహబూబాబాద్ రూరల్: మహబూబాబాద్ మండలంలోని గుండాలగడ్డతండా గ్రామంలో నిర్మించతలపెట్టిన అంజన్న దేవాలయ శంకుస్థాపన భూమిపూజ ఆదివారం నిర్వహించారు. విశ్వబ్రాహ్మణ పురోహితులు వంకోజు జలేంద్రాచార్యులు పూజా కార్యక్రమాలు జరిపారు. కార్యక్రమంలో టీఆర్‌ఎస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ లూనావత్ అశోక్, పీఏసీఎస్ డైరెక్టర్ గంధం ఉప్పలయ్య, నాయకులు జనార్దన్ పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

ఆర్థికసాయం



గూడూరు: అకాల వర్షంతో చెట్టు కూలి గిరిజన రైతు, బీఆర్‌ఎస్ నాయకుడు చనిపోవడంతో విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే శంకర్‌నాయక్ ఆదివారం చిన్న ఎల్లాపురంలో బాధిత కుటుంబాన్ని పరామర్శించాడు. దహన సంస్కారాల నిమిత్తం రూ.5వేలు ఆర్థికసాయం అందజేశాడు. కార్యక్రమంలో జెడ్పీ కోఆప్షన్ ఖాసీం, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు వెంకటకృష్ణారెడ్డి, సురేందర్, శోభన్‌రెడ్డి, సర్పంచ్ బాలూ నాయక్ పాల్గొన్నారు.

కురవి: మండలంలోని రాజోలు శివారు స్టేషన్ గుండ్రాతిమడుగు గ్రామానికి చెందిన మత్స్య కార్మికుడు ఆలేటి శ్రీను ఇటీవల మృతి చెందాడు. దీంతో ముదిరాజ్ మహాసభ మండల అధ్యక్షుడు కట్ల కరుణాకర్ ఆధ్వర్యంలో బాధిత కుటుంబానికి బియ్యం, నగదు సాయాన్ని ఆదివారం అందచేశారు. కార్యక్రమంలో సంఘం నాయకులు రాంబాబు, గణేష్, వెంకన్న, యాదగిరి, నాగేష్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

నూతన కమిటీ ఎన్నిక

తొర్రూరు: బీరప్ప కోఆపరేటివ్ సొసైటీ నూతన కమిటీని ఆదివారం డివిజన్ కేంద్రంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షుడిగా కోట రఘునాథ్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా తాళ్లపల్లి రమేష్, కోశాధికారిగా కాల్సాని అశోక్‌రెడ్డి, సభ్యులను ఎన్నుకున్నారు.

వీరవనిత మల్లు స్వరాజ్యం



నెహ్రూసెంటర్: భూమి, భుక్తి, వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడిన వీరవనిత మల్లు స్వరాజ్యమని సీపీఎం జిల్లా కార్యదర్శి సాధుల శ్రీనివాస్ అన్నారు. జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మల్లు స్వరాజ్యం వర్ధంతి సభ ఆదివారం నిర్వహించారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు సమ్మెట రాజమౌళి, పట్టన కార్యదర్శి బానోతు సీతారాంనాయక్, రాజు, నాగన్న, వెంకన్న, సూర్యప్రకాష్, మోతీలాల్, తదితరులు పాల్గొన్నారు.